## టెట్ – పేపర్ 2 – బయోలజికల్ సైన్స్

# వృక్ష ప్రపంచం

1. తల్లివేరు వ్యవస్థ ఉన్న మొక్క?
   ఎ) వరి　బి) జొన్న　సి) బంతి　డి) రాగులు
2. గుబురు వ్యవస్థ ఉన్న మొక్క
   ఎ) మామిడి　బి) మిరప　సి) గడ్డి　డి) పైవన్నీ
3. ఆహారం నిల్వచేసే వేర్లు గల మొక్క?
   ఎ) కేరట్　బి) అల్లం　సి) పసుపు　డి) పైవన్నీ
4. కాండం నుంచి పత్రం వచ్చే భాగం?
   ఎ) వృంతం　బి) కణుపు　సి) మొగ్గ　డి) ఏదీ కాదు
5. కిరణజన్య సంయోగ క్రియ జరిగే కాండం?
   ఎ) కాక్టస్　బి) అరటి　సి) క్యాబేజి　డి) పైవన్నీ
6. దేనిలో పత్రాలు తీగలుగా మారి మొక్క ఎగబాకేందుకు తోడ్పడుతుంది?
   ఎ) చిక్కుడు　బి) రణపాల　సి) మల్లె　డి) బఠాణి
7. ఎడారి మొక్కల్లో పత్రాలు ఎలా మారుతాయి?
   ఎ) కాండం　బి) కణుపులు　సి) కంటకాలు　డి) మొగ్గలు
8. బ్రయోఫిల్లంలో శాఖీయోత్పతి దేని ద్వారా జరుగుతుంది?
   ఎ) కాండం　బి) పత్రం　సి) వేరు　డి) కణుపు
9. కీటకాలను ఆకర్షించి పరాగ సంపర్కానికి తోడ్పడే భాగం?
   ఎ) ఆకర్షణ పత్రావళి　బి) రక్షక పత్రావళి　సి) కేసరావళి　డి) అండకోశం
10. మొక్కజొన్నలో ఆధారాన్నిచ్చే వేర్లు?
   ఎ) ఊడవేర్లు　బి) ఊతవేర్లు　సి) తల్లివేరు　డి) గుబురు వేర్లు
11. ఏకలింగ పుష్పంలోని పుష్పాసనం మీది భాగాల సంఖ్య?
   ఎ) 1　బి) 2　సి) 3　డి) 4
12. గాలి ద్వారా పరాగసంపర్కం జరిపే మొక్క?
   ఎ) వరి　బి) హైడ్రిల్లా　సి) గులాబి　డి) వరి, గులాబి
13. విత్తనంలోని నిల్వ ఆహారం?
   ఎ) సంయుక్త బీజం　బి) అంకురచ్ఛదం　సి) అండాశయం　డి) అండ కవచాలు

14. స్వపరాగ సంపర్కం జరిపే మొక్క?

ఎ) బఠాణి  బి) వంగ  సి) బెండ  డి) పైవన్నీ

15. తేనె ఉండే పుష్పం?

ఎ) మల్లి  బి) రేఠాణి  సి) పిటూనియా  డి) గులాబి

16. గూటి పద్ధతిలో అభివృద్ధి పరిచే మొక్కకు ఉదాహరణ?

ఎ) జామ  బి) కొబ్బరి  సి) వంగ  డి) ఉల్లి

17. ఫెర్న్ మొక్క కాండంపై ఉండే ఆకులను ఏమంటారు?

ఎ) ఫ్రాండ్స్  బి) కాడ  సి) సొరై  డి) ఏదీ కాదు

18. అంటుకట్టుటలో వేర్లు నేలలో ఉండే మొక్కను ఏమంటారు?

ఎ) సయాన్  బి) స్టాక్  సి) వేరు  డి) లైవ్ స్టాక్

19. అయోడిన్ పరీక్ష దేని నిర్ధారణకు చేస్తారు?

ఎ) గ్లూకోస్  బి) పిండి పదార్థం  సి) $Co_2$  డి) కాంతి

20. మొక్కల్లో వాయుమార్పిడి జరిగే స్థలం?

ఎ) పత్రాలు  బి) మధ్య ఈనె  సి) పత్రరంధ్రాలు  డి) స్పంజి కణజాలం

21. దృశ్యకాంతి తరంగదైర్ఘ్యం?

ఎ) 400 - 600 nm  బి) 300 - 700 nm  సి) 300 - 500 nm  డి) 400 - 700 nm

22. కాంతి చర్యల్లో పాల్గొనని కిరణజన్య సంయోగ క్రియ కారకం?

ఎ) $Co_2$  బి) పత్రహరితం  సి) కాంతి  డి) నీరు

23. క్వినైన్ ఏ మొక్క నుంచి తీస్తారు?

ఎ) థార్న్ ఆపిల్  బి) సర్పగంధి  సి) సింకోనా  డి) పాయిసన్ నట

24. రెసిన్‌ల ఉపయోగం ఏమిటి?

ఎ) వార్నిష్‌ల తయారీ  బి) తోళ్ల శుద్ధి  సి) లేటెక్స్ తయారీ  డి) పైవన్నీ

25. కాలికో ముద్రణలో ఉపయోగపడేది?

ఎ) రెసిన్‌లు  బి) లేటెక్స్  సి) బియ్యపు పిండి  డి) శనగ పిండి

26. కిందివాటిలో గడ్డిజాతి మొక్క కానిది?

ఎ) గోధుమ  బి) సజ్జలు  సి) రాగులు  డి) మినుములు

27. కిందివాటిలో శరీర నిర్మాణానికి కావాల్సిన పదార్థాలనిచ్చే మొక్క?

ఎ) వేరుశనగ  బి) కంది  సి) కొబ్బరి  డి) నువ్వులు

28. ఫల్గున, జయ, రవి అనేవి?

ఎ) గోధుమ రకాలు  బి) నారల రకాలు  సి) వరి రకాలు  డి) అపరాల రకాలు

29. ప్రపంచంలో అతిపురాతనమైన, అతి చౌక అయిన నార?

ఎ) కొబ్బరి  బి) గోగు నార  సి) జనుము  డి) పత్తి

30. కిందివాటిలో కలపనిచ్చే మొక్క?

ఎ) షోరియా రోబస్టా  బి) ఇలుసిస్ గైనన్సిస్  సి) ఎల్యూసిన్ కొరకోనా  డి) పైవన్నీ

31. బ్రూసిన్ అనే ఔషధం దేనినుండి తీస్తారు?

ఎ) థార్న్ ఏపిల్  బి) నల్లమందు మొక్క  సి) పాయిసన్ నట్  డి) తులసి

32. గుండె జబ్బుల నివారణకు వాడే ఔషధం?

ఎ) క్వినైన్  బి) అట్రోపిన్  సి) డిజిటాలిన్  డి) కేంఫర్

33. మన దేశంలో వేదకాలం నుంచి సాగులో ఉన్న పంట?

ఎ) గోధుమ  బి) వరి  సి) జనుము  డి) జొన్న

34. వరిలో అగ్గి తెగులు దేనిద్వారా వస్తుంది?

ఎ) బాక్టీరియా  బి) వైరస్  సి) శిలీంద్రం  డి) కీటకం

35. చెరకు పంటలో తరచుగా వచ్చే వ్యాధి?

ఎ) కాటుక తెగులు  బి) కుంకుమ తెగులు  సి) తిక్కా తెగులు  డి) ఎర్రకుళ్లు తెగులు

36. ఏ వ్యాధిలో వరిపొలం కాలిన పొలంగా కనిపిస్తుంది?

ఎ) అగ్గి తెగులు  బి) బ్లయట్ తెగులు  సి) కుంకుమ తెగులు  డి) కాటుక తెగులు

37. వైరస్ వ్యాధి సోకినప్పుడు ఏ పుష్పాల్లో అందమైన రంగుల తీరులు కనిపిస్తాయి?

ఎ) గులాబి  బి) ట్యులిప్  సి) బంతి  డి) తామర

38. మొక్కల శ్వాసక్రియలో పీల్చుకునే వాయువు?

ఎ) $Co_2$  బి) $O_2$  సి) $N_2$  డి) $Co_2$, $O_2$

39. శ్వాసక్రియలో ఆహార పదార్థం ఆక్సీకరణం జరిగే స్థలం?

ఎ) పత్రరంధ్రం  బి) హరిత రేణువు  సి) మైటోకాండ్రియా  డి) లైసోసోము

40. ఈస్ట్ కణాలు జరిపే శ్వాసక్రియ?

ఎ) వాయు సహిత  బి) అవాయు  సి) పై రెండు  డి) ఏదీ కాదు

41. గరిష్ట శ్వాసక్రియ రేటు జరిగే ఉష్ణోగ్రత?

ఎ) 0°C  బి) 45°C  సి) 100°C  డి) 60°C

42. మొక్కల్లో రక్ష కణాలు దేనికి తోడ్పడతాయి?

ఎ) బాష్పోత్సేకం  బి) శోషణ  సి) రవాణా  డి) పరాగసంపర్కం

43. కిందివాటిలో విచక్షణఆస్తరంలా పనిచేసేది?

ఎ) కోడిగుడ్డు పొర  బి) కప్ప మూత్రాశయం  సి) ఉల్లిపొర  డి) పైవన్నీ

44. మొక్కల్లో దారువు విధి?

ఎ) నీటి ప్రసరణ

బి) ఖనిజ లవణాల ప్రసరణ

సి) నీరు, ఖనిజ లవణాల ప్రసరణ

డి) ఏదీ కాదు

**జవాబులు**

1) సి 2) సి 3) ఎ 4) బి 5) ఎ 6) డి 7) సి 8) బి 9) ఎ 10) బి 11) సి 12) ఎ 13) బి 14) ఎ 15) సి 16) ఎ 17) ఎ 18) బి 19) బి 20) సి 21) డి 22) ఎ 23) సి 24) ఎ 25) సి 26) డి 27) బి 28) సి 29) డి 30) ఎ 31) సి 32) సి 33) బి 34) సి 35) డి 36) బి 37) బి 38) బి 39) సి 40) బి 41) బి 42) ఎ 43) డి 44) సి

SAKSHI